క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నర్మెట : యాదవ సంఘం మండల కమిటీని ఆదివారం కమ్యూనిటీ భవనంలో సంఘం సభ్యులు సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కన్నెబోయిన గట్టయ్య, ఉపాధ్యక్షుడిగా ముద్దం గట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా మారబోయిన కరుణాకర్, కార్యదర్శిగా కన్నెబోయిన గట్టుమల్లు, సహాయ కార్యదర్శిగా నక్కల భీముడు, కోశాధికారులుగా కాసాని అంజనేయులు, ఎర్రబోయిన రవి, సలహాదారులుగా కూకట్ల రవి, కొప్పుల గట్టయ్య, తుప్పుడు మహేష్, పాలసాని రాజు ఎన్నికయ్యారు.

వైద్యశిబిరం

దేవరుప్పుల : గ్రామాభివృద్ధికి యువత తోడ్పాటు అందించడం అభినందనీయమని మాజీ సర్పంచ్‌లు బస్వ మల్లేషం, రెడ్డిరాజుల రమేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో హెల్త్–ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవం సందర్భంగా అపోలో రీచ్ ఆస్పత్రి వరంగల్ వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు రాజిరెడ్డి, దిలీప్ కుమార్, ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకయ్య, పగిడిపల్లి సతీష్, కోశాధికారిరాజు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ సంబురాలు



స్టేషన్‌ఘన్‌పూర్/ దేవరుప్పుల/ బచ్చన్నపేట : ఎస్సీల వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో దళిత సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహా, బచ్చన్నపేటలో జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్‌తో పాటు నాయకులు నరేందర్, రాందాస్, నగేష్, అనిల్, అజయ్ పలువురు ఆదివారం మంద కృష్ణ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. బచ్చన్నపేటమండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

పాడి పరిశ్రమతో ప్రత్యామ్నాయ ఆదాయం

దేవరుప్పుల : పాడి పరిశ్రమతో రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయం సమకూరుతుందని విజయ డెయిరీ పాలకవర్గం జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కామారెడ్డిగూడెంలో విజయ డెయిరీ పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో లక్ష్మి, లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, గులాం రసూల్, జాకీర్, షబ్బీర్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

పాలకుర్తి : మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన నూనావత్ రాజశేఖర్ డాక్టరేట్ పట్టా పొందినందుకు ఉపాధ్యాయులు, యువకులు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాంమోహన్ రావు, ఫ్రెండ్స్ పరపతి సంఘం సభ్యుడు జంపాల రాజు, మాజీ సర్పంచ్ నాగభూషణం పాల్గొన్నారు.

నూతన కార్యాలయం ప్రారంభం



జనగామ : ది జనగామ లారీ ఓనర్స్ సొసైటీ నూతన కార్యాలయాన్ని జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షుడు ఎండీ రఫిక్, అధ్యక్షుడు ఎంఏ ఖలిద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి శ్రీశైలం, ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్, సహాయ కార్యదర్శి నరేందర్, సభ్యులు సంపత్, రాజేందర్, మహేష్, ఎండీ అంజత్, రఫీక్, సతీష్, ఉపేందర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం

నర్మెట : దుర్గామాత ఉత్సవాల నిర్వహణ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు బూస అంజయ్య ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా నర్మెట రజక సంఘం సభ్యులు రూ.40వేల విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీకి అందజేశారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన చల్ల ప్రమీల, జూకంటి మల్లయ్య మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం ఆదివారం అందించారు. సిద్ధిరాములు, సిద్దారెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్, కమలాకర్ ఉన్నారు.



పాలకుర్తి టౌన్: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: ఫాదర్ కొలంబో స్కూల్‌లో..



కొడకండ్ల: మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ అండాలు



జనగామ: వేడుకల్లో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్‌రావు

ఊరూరా గణతంత్ర వేడుకలు

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎస్సైలు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. **- సాక్షి నెట్‌వర్క్**



జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



లింగాలఘణపురం: తహసీల్దార్ కార్యాలయంలో..



జనగామ: ఏబీవీ ఎయిడెడ్ పాఠశాలలో..



దేవరుప్పుల: బాలయేసులో విన్యాసాలు..



జనగామ రూరల్: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తదితరులు



జనగామ రూరల్: ఎస్‌సీఎస్‌యూఐ కార్యాలయంలో..



నర్మెట: భరతమాత వేషధారణలో విద్యార్థినులు



బచ్చన్నపేటలో.. తహసీల్దార్ ప్రకాశ్‌రావు



రఘునాథపల్లి: పోలీస్ స్టేషన్‌లో..



జనగామలో.. ఎన్పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్



చిల్పూరులో..



చిల్పూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



పాలకుర్తి టౌన్: బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో..



తరిగొప్పుల: తహసీల్దార్ కార్యాలయంలో..



నర్మెట: దేశ నాయకులు, సైనికుల వేషధారణలో..



జఫర్‌గఢ్ సొసైటీలో చైర్మన్ కర్ణాకర్‌రావు

కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు

- ఉద్యోగులకు రేషన్ కార్డులు
- గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా

జనగామ: ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలకే వర్తింపజేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతోపాటు యశ్వంతాపూర్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. పథకాల అమలు కోసం వారం రోజులుగా గ్రామాల్లో నిర్వహించిన సభలు రభస సభలుగా మారిపోయాయని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. పథకాల కోసం 300 మంది దరఖాస్తు చేసుకుంటే, 30 మందికి ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసే వారు, ఉద్యోగుల కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో చోటు దక్కడం దురదృష్టకరమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 6.50లక్షల రేషన్ కార్డులను అందించి, 20 లక్షల మందికి లబ్ధి చేకూర్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు 80లక్షల మేర దరఖాస్తులు వస్తే, 20 లక్షలకు కుదించడం సరికాదన్నారు. ఇందిరమ్మ పేరు తొలగించకపోతే ఒక్క పైసా ఇవ్వబోమని కేంద్ర మంత్రులు చెబుతుంటే, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం గందరగోళానికి గురి చేస్తోందన్నారు. రూ.15వేల రైతు బంధు పత్తా లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, నాయకులు తాళ్ల సురేశ్ రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, సేవెల్లి సంపత్, పసుల ఏబేలు, మసిఉర్ రెహమాన్, ముస్త్యాల దయాకర్, పానుగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు

సేవా కార్యక్రమాల్లో ముందంజ

- ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్

జఫర్‌గఢ్ : సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం హాల్‌లో మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. మండల అధ్యక్షుడిగా అంచూరి యుగంధర్, కార్యదర్శిగా దాంశెట్టి సోమన్న, కోశాధికారిగా ఇమ్మడి అశోక్, ఉపాధ్యక్షులుగా రేవూరి రమేష్, దొడ్డ రమేష్, బజ్జూరి సంతోష్‌కుమార్, బజ్జూరి సుధీర్, మండల మహిళా అధ్యక్షురాలిగా అంచూరి కమల, కార్యదర్శిగా దొడ్డ శ్రావ్య, కోశాధికారిగా దొడ్డ ఉమారాణిలు ప్రమాణస్వీకారం చేశారు. సంఘం జిల్లా నాయకులు గన్ను నర్సింహులు, జొన్నల రాజేశ్వర్, భిక్షపతి, గండె సోమన్న, అంజనేయులు, పడకంటి రవీందర్, ప్రసాద్, వేణుగోపాలు, సోమేశ్వర్, పడకంటి వరూధిని, గంగిశెట్టి అనూజ, తమ్మి ప్రవంతి, మాజీ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రేవూరి రమేష్, బొనగిరి శ్రవణ్‌కుమార్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

జనగామ : జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గతేడాది 5వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆదివారం దాత ఎనగందుల అనూష–కృష్ణ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన వారికి రూ.5వేల నగదు పురస్కారంతో పాటు అవార్డులు అందజేశారు. కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మినాగరాజు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

తరిగొప్పుల : మండలంలోని అబ్దుల్‌నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను ఆదివారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం వీరస్వామి, ఎస్‌ఎంసీ చైర్మన్ అర్జుల లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుల అరెస్ట్

జనగామ రూరల్ : జనగామ మండలంలోని ఎర్రకుంట తండాలో నాలుగు ప్రభుత్వ పథకాలు ప్రారంభానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఆదివారం ప్రతిపక్ష నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్‌ఎస్ నాయకులు కొర్ర శంకర్ నాయక్, నర్సింహా, సుమన్, బీజేవైఎం నాయకులు మహిపాల్ తదితరులు ఉన్నారు.

బహుమతుల ప్రదానం

జనగామ : పట్టణంలోని వీవర్స్ కాలనీలో (11, 12 వార్డులు) క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. కాంగ్రెస్ వార్డుల అధ్యక్షుడు

సంక్షిప్త సమాచారం

ఎనగందుల వెంకటేష్, వంగ యుగంధర్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు అందజేశారు.

భూమిపూజ

లింగాలఘణపురం : మండలంలోని ప్రాథమిక పాఠశాలలో వంటగది నిర్మాణానికి పూర్వ విద్యార్థి ప్యాట రవి ఆర్థికసాయంతో ఆదివారం భూమిపూజ చేశారు. హెచ్‌ఎం మార్తా, మల్లికార్జున్, సరిత, మల్లేశం తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని కుందారం ఉన్నత పాఠశాలలో 1998–99 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ఆర్థికసాయం చేయడంతో పాటు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు రూ.10వేల విలువైన బహుమతులను అందజేశారు. అదేవిధంగా నెల్లుట్ల ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో హిందీ అభ్యాస దీపికను అందజేశారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

దేవరుప్పుల : మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌కు 2003–04 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, పూర్వ విద్యార్థులు కె.వెంకటేష్, రవి, స్వామి, పి.మహేష్, ఆర్.చిరంజీవి, ఎం.బ్రహ్మాచారీ పాల్గొన్నారు.

బ్యాగులు అందజేత

బచ్చన్నపేట : చిన్నరామన్‌చర్ల మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి తన తండ్రి మాధవరెడ్డి జ్ఞాపకార్థం అంగన్‌వాడీ చిన్నారులకు బ్యాగులు, సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. అలాగే ఆలింపూర్ పాఠశాలకు మాజీ ఎంపీటీసీ మసూద్ రూ.15 వేల విలువైన కిటికీలకు మెష్‌లను, వంగపల్లి శ్రీకాంత్ రెడ్డి రూ.15వేల విలువైన ప్రింటర్‌ను బహూకరించారు. పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు పాఠశాలకు బెంచీలు..

పాలకుర్తి : రిపబ్లిక్ డే సందర్భంగా మండలంలోని గూడూరు పాఠశాలకు మైక్రో ప్యాక్ లిమిటెడ్ బెంగళూరు కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ ఆదివారం 25 బెంచీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, బెల్లి దేవేందర్, ఎల్లయ్య, పరంకుశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాంలు..

దేవరుప్పుల : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య అన్నారు. ఆదివారం మండలంలోని అప్పిరెడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్‌జేకేఎస్‌ఎస్ సంస్థ సహకారంతో క్రీడా యూనిఫాంలను ఆయన అందజేశారు.

స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

రఘునాథపల్లి : మండలంలోని ఫత్తేషాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆదివారం సామాజిక కార్యకర్తలు చింత మహేష్, వయ్యావుల రఘుపతి స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నవీన్‌కుమార్, విద్యాకమిటీ చైర్మన్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి మహేష్, నాయకులు హయత్, భాస్కర్ రెడ్డి, మహేందర్, షబ్బీర్, ఆనందం, నర్సయ్య తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



తరిగొప్పుల: లబ్ధిదారురాలికి సంక్షేమ పథకం పత్రం అందజేస్తున్న అధికారులు



చిల్పూరు: పత్రాలు అందజేస్తున్న శ్రీధర్‌రావు



నర్మెటలో..

తరిగొప్పుల : అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మండల ప్రత్యేక అధికారి రాణాప్రతాప్, తహసీల్దార్ నాగేశ్వరచారి అన్నారు. ఆదివారం మండలంలోని వాచ్యాతండాలో ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన పథకాల ప్రారంభోత్స కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ మాలతి, ఏఓ మనోహిత్ విక్రమరావు, ఏపీఓ లింగయ్య, ఆర్‌ఐ రవీందర్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

దేవరుప్పుల : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్రీధర్‌రావు సూచించారు. ఆదివారం మండలంలోని లకావత్ తండాకు(తూర్పు) మంజూరైన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీఓ సురేష్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ లచ్చు నాయక్, వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

నర్మెట : మండలంలోని బొమ్మకూర్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన గ్రామసభలో లబ్ధిదారులకు అధికారులు మంజూరు పత్రాలను అందజేశారు. రైతుభరోసా 473, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 63, ఇందిరమ్మ ఇళ్లు 101, నూతన రేషన్ కార్డులు 85, కార్డులో కుటుంబ సభ్యుల చేర్పులు 16 మందికి మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కలకుంట్ల రామానుజాచార్యులు, ఎంపీడీఓ అరవింద్ చౌదరి, ప్రత్యేకాధికారులు, మిషన్ భగీరథ ఈఈ శ్రీకాంత్, హౌజింగ్ డీఈ ప్రజ్వల్, ఎస్సై నైనాల నాగేష్, ఏఓ బుర్ర మమత, ఏపీఓ బిరుకూరి రమాదేవి, ఏఈఓలు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

చిల్పూరు : కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. మండలంలోని గార్లగడ్డతండాలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను ఆయన అర్హులకు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మాధవిలత, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఏఓ నజీరుద్దీన్, ఎంపీఓ మధుసూదన్, ఎస్‌ఎంసీ చైర్మన్ లావణ్యశిరీష్‌రెడ్డి, ఏపీఓ మోహన్‌రావు, పంచాయతీ కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు, తదితరులు ఉన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్

- బీజేపీ మండల అధ్యక్షుడు నాగేష్‌గౌడ్

జఫర్‌గఢ్ : సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కార్యకర్తల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్యపెడుతోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో పూర్తిగా గందరగోళంగా ఉందన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు ఎండీ వలిపాష, నేరళ్ల రాజు, గడ్డం లింగస్వామి, మదన్‌మోహన్, పందిబోయిన యాదగిరి, సింగారపు రమేష్, మారపల్లి రవి, సందీప్‌గౌడ్, గాదెపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగేష్‌గౌడ్

మహాధర్నాను జయప్రదం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్ : ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీఎస్‌ఆర్‌కేఎస్ మహాధర్నాకు భవన నిర్మాణ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీఎస్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు పిలుపునిచ్చారు. మహాధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ముందుగా రిపబ్లిక్ డే సందర్భంగా బీఎస్‌ఆర్‌కేఎస్ భవనం వద్ద జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం బీఎస్‌ఆర్‌కేఎస్ మండల అధ్యక్షుడు పండుగ రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మధు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ రంగాల కార్మికులపై సానుకూలంగా స్పందించాలని కోరారు. న్యాయమైన హక్కుల సాధనకు కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చింత జోజి, గోనెల అనిల్‌కుమార్, చింత శ్రీనివాస్, వెంకటయ్య, రమేష్, ఎల్లయ్య, బాలకృష్ణ ఉన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

'జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి'



జనగామ రూరల్ : జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరుగా నామకరణం చేయాలని గౌడ ఐక్యసాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు అంబాల అంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పెంబర్తిలో అంజనేయులు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన చారిత్రక వాగ్దానం మేరకు జిల్లాకు సర్వాయి పాపన్న నామకరణం చేయాలన్నారు. ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు ప్రతి గీతన్నకు సేఫ్టీ మోకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బైరి బాలరాజ్, అంబాల శ్రీనివాస్, బైరి జనార్ధన్, యాదగిరి, శంకర్, పోచయ్య పాల్గొన్నారు.